వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం 10 జనవరి 2026



## సుద్దాల గ్రామంలో భవిత కేంద్రం ప్రారంభోత్సవం

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి-09 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం భవిత కేంద్రం, ప్రీ ప్రైమరీ క్లాస్ రూమ్ ప్రారంభించడం జరిగింది.ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేశం సిఎమ్ఓ, కవితా రెడ్డి, ఎంఈఓ రాజయ్య, స్కూల్ కాంప్లెక్స్, ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ సంపత్ యాదవ్ , ఉప సర్పంచ్ గుజ్జ సంపత్, గ్రామ కార్యదర్శి సాగర్ ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లల తల్లితండ్రులు పాల్గొని ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.ఇట్టి కార్యక్రమంలో మానసిక శారీరక వికలాంగుల పిల్లలకు ప్రత్యేకమైనటువంటి భవిత సెంటర్ లో అందరితో పాటు సహిత విద్య అందించడమే లక్ష్యంగా ఏర్పాటు కాబడిన సుద్దాల గ్రామంలోని సెంటర్ లలో అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దబడినదని, మానసిక వైకల్యం అనేది శరీరానికే కానీ మనస్సుకు కాదు అని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరని, వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ కూడా ఇక్కడే నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతిలో కూడాను విద్యా సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగిందని, వారికి కోసం ప్రత్యేకమైన తరగతి గది అన్ని వసతులతో కూడిన తరగతి గదిని తీర్చిదిద్దడం జరిగిందని గ్రామంలోని పూర్వ ప్రాథమిక విద్యార్థిని విద్యార్థులు అందరు కూడా ఈ పాఠశాలలో చేరి విద్యాబుద్ధులు నేర్చుకోగలరని కోరారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఈ పాఠశాల వివిధ కార్యక్రమాల్లో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో పాల్గొంటూ విజయం సాధిస్తూ మంచి కీర్తిని పొందిందని అలాగే ఇటీవల కాలంలో స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో కూడా జిల్లా మొత్తంలో అన్ని వసతులు కల్పిస్తున్నట్టుగా 5 స్టార్ రేటింగ్ తో మొదటి స్థానంలో నిలిచిందని,పాఠశాల ఆవరణ, పాఠశాలలోని నూతన భవనం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో భవితా పిల్లల తల్లిదండ్రులను శాలువాతో సత్కరించడం జరిగినది. ఇలాంటి పిల్లలను ఓర్పుతో నేర్పుతో తీర్చిదిద్దుతున్న తల్లిదండ్రులకు అందరూ కృతజ్ఞతలు తెలిపారు.




## పల్లె నుండి ప్రపంచ స్థాయి వరకు సీఎం కప్ టార్చ్ ర్యాలీ

ఝరాసంగం జనవరి 09 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ హై స్కూల్ 2025--26 సీఎం కప్ క్రీడా పోటీల సందర్భంగా "పల్లె నుండి ప్రపంచ స్థాయి వరకు" అన్న భావంతో ఝరాసంగం మండల కేంద్రంలో టార్చ్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ప్రారంభమైన ర్యాలీ ఝరాసంగం ప్రధాన చౌరస్తా వరకు ఉత్సాహంగా సాగింది. ర్యాలీలో విద్యార్థులతో పాటు మండల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల ఎంపీడీవో . మంజుల, స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్, ఝరాసంగం సర్పంచ్ వినోద, బాలరాజ్, గ్రామ పంచాయతీ సెక్రటరీ వీరన్న, రాజ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి సీఎం కప్ పోటీలు ప్రారంభమవనున్న నేపథ్యంలో క్రీడాకారులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు. టార్చ్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు.



## ఫెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

హుజూర్ నగర్ జనవరి 9 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ పట్టణంలోని ఫెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఓ డీసీ ప్రకాష్, ప్రిన్సిపల్ మురుగన్ లు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే సూర్యుడు ఉత్తరాయణం లోనికి ప్రవేశిస్తాడని అంటే చీకటి నుండి వెలుగులోనికి రావడం అని విద్యార్థులకు తెలిపారు. చిన్నతనం నుండే విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలన్నారు.విద్యార్థుల సాంప్రదాయ దుస్తులు, ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగురవేయడం, హరిదాసు, గంగిరెద్దుల వేషధారణలు, భోగి మంటలు, పొంగళ్లు, జానపద నృత్యాలతో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



# సమాజాన్ని చైతన్య పరచడంలో TSJU పాత్ర అభినందనీయం

**- ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణలో TSJU ప్రత్యేకం**

**- ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతను పాటించాలి**

**- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద..**

**- TSJU ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ కార్యక్రమం**

**- పాల్గొన్న ఋూ శోభన్, ట్రాఫిక్ సిఐ సుజాత, పలువురు పోలీస్ అధికారులు...**




వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 08 : సమాజాన్ని చైతన్య పరచడంలో (టీజేఖ ) తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ పాత్ర అభినందనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం టీజేఖ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగోని ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కందికొండ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద, ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ డిటిఓ శోభన్, ట్రాఫిక్ సిఐ సుజాత, జాతీయ యువజన అవార్డు గ్రహీత సామాజికవేత్త మండల పరశురాములు, వరంగల్ యం ఆర్ ఓ, శ్రీకాంత్, యన్ సి సి కెప్టెన్ సతీష్, ఇంతేజార్గంజ్ సీఐ షుకూర్, మాట్టేవాడ సిఐ కర్ణాకర్, ఎస్సైలు సందీప్, వెంకటేశ్వర్లు, రవికిరణ్, కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించడంలో టీజేఖ తన ప్రత్యేకతను చాటుతూ ఇతర యూనియన్లకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సమాజాన్ని చైతన్యపరచడంలో టీఎస్ జె యు పాత్ర అభినందనీయమని ఆమె అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను బాధ్యతగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడకూడదనీ అన్నారు. బైక్ నడిపే వాళ్ళు మాత్రమే కాకుండా వెనకాల కూర్చున్న వాళ్లు కూడా హెల్మెట్ ధరించడం ఉత్తమమని ఆమె సూచించారు. గజిబిజి జీవితంలో ఎన్నో రకాల సమస్యలు, మానసిక ఒత్తిడులు, ఆలోచనలు ఉండటం సహజమని, అయినప్పటికీ వాటిని అధికమించుతో తమ ప్రయాణాలలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. మీ నిర్లక్ష్యంతో చేసే డ్రైవింగ్ వలన మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని గ్రహించాలని, అంతేకాకుండా మీ కుటుంబాలు రోడ్డున పడతాయని విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. మీ భద్రత కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

డి టీ ఓ శోభన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని, రోడ్డు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవద్దని అన్నారు.

ట్రాఫిక్ సిఐ సుజాత, ఇంతేజార్ గంజ్ సిఐ షుకూర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, మీ భద్రతను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని అన్నారు. ర్యాలీలో కార్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జె యు రాష్ట్ర నాయకులు తోకల అనిల్, నాగపురి నాగరాజు, నరేష్, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, లింగ బత్తిని కృష్ణ, అడుప అశోక్, నాగపూరి అవినాష్, కౌడగాని మోహన్, నీరుటి శ్రీహరి, మంతెన సురేష్, రావుల నరేష్, 28వ డివిజన్ అధ్యక్షుడు సంపత్ కుమార్, యన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ కొడిమ్యాల శ్రీనివాస్, మోటివేటర్ బరుపాటి గోపి, యన్ సి సి స్టూడెంట్స్, ధ్రువ, పద్మావతి, కృష్ణ, కళా శాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

హుజూర్ నగర్ జనవరి 9 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ,భోగిమంటలు , ముగ్గుల పోటీలు గాలిపటాలు చిన్నారుల సంప్రదాయ దుస్తులు హరిదాసు వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంక్రాంతి సంబరాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఆనందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు మాట్లాడుతూ. మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని అన్ని పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, నాగమల్లేశ్వరి, సంధ్య, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.